# అక్రమ అరెస్టులకు నిరసనగా మక్తల్ లో బిజెపి నాయకులు నిరసన.

**మన మహా త్రి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

భారతీయ జనతా పార్టీ మక్తల్ శాఖ అధ్యక్షులు బాయికాటి రాజశేఖర్ రెడ్డి.ఆధ్వర్యంలో సోమవారం. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు అరెస్టు , కామారెడ్డిలో 70 మంది భాజపా కార్యకర్తల అక్రమ అరెస్టుకు నిరసనగా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండయ్య , జిల్లా నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంపు కార్యాలయం పై దాడి చేసిన వారిని వదిలేసి భాజపా నాయకుల మీద కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడము కాంగ్రెస్ ప్రభుత్వ పక్షపాత వైఖరికి నిదర్శనం అని అన్నారు. అక్రమ అరెస్టులతో న భాజపా ఎదుగుదలను ఆపలేరు అని అన్నారు. రాష్ట్ర పోలీసు యంత్రాంగము శాంతి భద్రతలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బలరామిరెడ్డి, డోకుర్ తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు కర్ని స్వామి, జిల్లా నాయకులు దేవరెంటి నరసింహారెడ్డి, చంద్రశేఖర్, సత్యనారాయణ, మాధవార్ సర్పంచు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పీకే నరసింహా, టప్ప కృష్ణ మాజీ కౌన్సిలర్లు కోల్పూరు కొండయ్య, ఈసారి నాగప్ప, సత్యనారాయణ కావలి, రేణుక నరసింహ,పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, కురువ లింగం , టప్ప అశోక్ కార్యదర్శి బ్యాటరీ రాజు పట్టణ నాయకులు శివరాములు, విద్యాసాగర్, అనిల్ మేస్త్రి, రంకుల ఆంజనేయులు, కురువ మహదేవ్ బీజేవైఎం నాయకులు, రాజా గౌడ్, నవీన్, కథలప్ప, బాలప్ప,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# నాగారం లక్ష్మీనగర్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు: అధికారుల అండదండలేనా?

**- ప్లాట్ నెం.63లో అనుమతి లేని అదనపు అంతస్తులు.. పట్టించుకోని టౌన్ ప్లానింగ్ సిబ్బంది**



**మన మహతి న్యూస్ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం ఫిబ్రవరి 23:** మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం లక్ష్మీనగర్ ఫేజ్-5లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ప్లాట్ నెంబర్ 63లో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండానే పాత ఇంటిపై అదనంగా రెండు అంతస్తుల నిర్మాణం చేపడుతుండటంపై స్థానిక కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కళ్లముందే నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా, టౌన్ ప్లానింగ్ విభాగం మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**- నిబంధనలకు పాతర.. భద్రతకు ముప్పు!**

సాధారణంగా ఏదైనా భవనంపై అదనపు అంతస్తులు నిర్మించాలంటే స్ట్రక్చరల్ స్టెబిలిటీ (భవన పటిష్టత) పరిశీలించి, మున్సిపల్ అనుమతులు పొందాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అవేవీ పట్టించుకోకుండా యథేచ్ఛగా పనులు కొనసాగిస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో:

**- భవన భద్రత: పాత పునాదులపై అదనపు భారం పడటం వల్ల భవనం కుప్పకూలే ప్రమాదం ఉంది.**

**- అగ్నిప్రమాదాలు: సరైన ప్లానింగ్ లేకపోవడంతో ప్రమాద సమయాల్లో సహాయక చర్యలకు ఆస్కారం ఉండదు.**

**- పార్కింగ్ సమస్య: అదనపు నివాసాల వల్ల రోడ్లపై పార్కింగ్ పెరిగి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయి.**

**అధికారుల తీరుపై కాలనీ వాసుల ఆందోళన**

నిర్మాణ పనులు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం అటువైపు చూడకపోవడం వెనుక ఏదైనా లోపాయికారీ ఒప్పందం ఉందా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి అక్రమ నిర్మాణాలను చూసీచూడనట్లు వదిలేస్తే, భవిష్యత్తులో కాలనీ అంతా నిబంధనల ఉల్లంఘనలకు నిలయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే చర్యలు తీసుకోవాలి..ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లక్ష్మీనగర్ ఫేజ్-5లోని ప్లాట్ నెం.63 నిర్మాణ స్థలాన్ని తనిఖీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సదరు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా లేదా అన్నది స్పష్టం చేసి, అనుమతులు లేని పక్షంలో తక్షణమే పనులను నిలిపివేయాలని కోరుతున్నారు. నిబంధనలను అతిక్రమిస్తున్న యజమానులపై మరియు విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టరు (150) దరఖాస్తులు స్వీకరించారు..







**మన మహతి న్యూస్ మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 23**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టరు (150) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన హెల్పింగ్ హాండ్స్ గ్రూపు సభ్యులు

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.24**

తిరువూరు సమైక్య ప్రెస్ క్లబ్ అనుసంధానంగా నడుస్తున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన గ్రూప్ సభ్యులు తిప్పిరెడ్డి గోపి, జొన్నలగడ్డ ఉదయ్,రక్తదానం మరొకరికి ప్రాణ దానం నిరంతరంగా రక్తదానం చేస్తూ ప్రాణాలు కాపాడుతున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు.పట్టణ పరిధిలోని స్థానిక బోసు బొమ్మ సెంటర్ ఎం వి ఎస్ (డాక్టర్ రమేష్ బాబు) హాస్పిటల్ నందు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మండలం అడసర్లపాడు గ్రామానికి చెందిన వల్లేబోయిన కనకదుర్గ గర్భసంచి సమస్యతో చికిత్స పొందుతుంది ఆమెకు అత్యవసరంగా సర్జరీ నిమిత్తం ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ రెండు బ్యాగులు అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ బి.వి.ఆర్ మరియు బంక యోహాన్ (పండు) ఫోన్లో సంప్రదించారు.వెంటనే స్పందించిన బి.వి.ఆర్,యోహన్ గ్రూపు సభ్యులైన తిప్పిరెడ్డి గోపి, జొన్నలగడ్డ ఉదయ్ (రాయి గూడెం గ్రామం)కి తెలపగా వెంటనే స్పందించి క్షణాల వ్యవధిలో హాస్పిటల్ వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరువూరు సమైక్య ప్రెస్ క్లబ్ - హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్,సెక్రటరీ బి.వి.ఆర్,ఉ పాధ్యక్షులు బంక యోహాను (పండు),గ్రూపు సభ్యులు కామెడీ స్టార్ ఫజల్ భాయ్,ఎంపీటీసీ కంచపోగు గోపాలకృష్ణ,కలవకొల్లు పృథ్వీ (వి ఎస్ మెన్స్ బ్యూటీ పార్లర్), కాంద్రాతి సూర్య,ల్యాబ్ టెక్నీషియన్ ఇస్లావత్ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి క్షణాల వ్యవధిలో హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన తిప్పిరెడ్డి గోపి మరియు జొన్నలగడ్డ ఉదయ్ కి కనకదుర్గ కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్ డాక్టర్ రమేష్ బాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.






# కొత్త పెన్షన్ల దరఖాస్తుల పై సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను తీవ్రంగా ఖండించిన - ఎంపీడీవో టీ.సరస్వతి

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ గంపలగూడెం న్యూస్:ఫిబ్రవరి.24**

గంపలగూడెం మండల ప్రజలకు ముఖ్య గమనిక




గంపలగూడెం మండల ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా,గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా మరియు ఇతర మార్గాల్లో కొత్త పెన్షన్ల దరఖాస్తుల కొరకు కావాల్సిన పత్రాలంటూ ఒక సమాచారం విస్తృతంగా ప్రచారమవుతోంది.

ఈ ప్రచారాన్ని గంపలగూడెం ఎంపిడిఓ (ఎంపీడీఓ)తీవ్రంగా ఖండించారు.

కొత్త పెన్షన్లు అప్లై చేసుకోమని ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక ఉత్తర్వులు వెలువడలేదని,కావున ప్రజలు ఇటువంటి అపోహలను మరియు తప్పుడు వార్తలను నమ్మవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతానికి కేవలం స్పౌస్ పెన్షన్లు అనగా పెన్షన్ పొందుతూ భర్త మృతి చెందితే,సదరు పెన్షన్ భార్యకు మంజూరు చేసే ప్రక్రియ మాత్రమే జరుగుతోందని,ఇది తప్ప మిగిలిన ఏ కొత్త పెన్షన్లకు ప్రభుత్వం నుండి అనుమతి రాలేదని స్పష్టం చేశారు.

ఒకవేళ కొత్త పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైతే,

ఆ వివరాలను అధికారికంగా సచివాలయ సిబ్బంది లేదా పంచాయతీ కార్యదర్శుల ద్వారా తెలియజేయడం జరుగుతుంది. అనవసరంగా మీసేవ కేంద్రాలకు లేదా సచివాలయాలకు వెళ్లి ఇబ్బంది పడవద్దని,అధికారిక ప్రకటన వచ్చేవరకు వేచి చూడాలని మండల ప్రజలకు

ఈ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.సరస్వతి

# వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి అసెంబ్లీ సమావేశంలో విజ్ఞప్తి చేసిన శాసనసభ్యులు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ అమరావతి న్యూస్:ఫిబ్రవరి.24**



తిరువూరు నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లోనూ అలాగే తిరువూరు నగర పంచాయతీ పరిధిలోను కొన్ని వేల మంది పేద,మధ్యతరగతి కుటుంబాల ప్రజలు కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగి పిల్లల వివాహాలు జరిగి,పిల్లలు కూడా కుటుంబాలు ఏర్పడిన తర్వాత కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇరుకిరుకు ఇళ్లల్లో నివసిస్తున్న పరిస్థితిని అర్థం చేసుకొని దయచేసి మన ఎన్నికల వాగ్దానాల్లో భాగమైనటువంటి గ్రామీణ ప్రాంతాల్లో 3.సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో 2.సెంట్లు ఈ పేద, మధ్య తరగతి కుటుంబాలకు వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని శాసనసభ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుఅలాగే గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసి కొన్ని వేల మందిని ఇబ్బంది పెట్టిన టిడ్కోగృహాలకు సంబంధించి మా తిరువూరు టిడ్కో గృహ సముదాయాన్ని కూడా త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని శాసనసభ ద్వారా విజ్ఞప్తి చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

# తిరువూరు రెవెన్యూ కార్యాలయం వద్ద.2-వ రోజు అంగనవాడి కార్యకర్తల రిలే నిరహార దీక్షలు




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.24**

తిరువూరు రెవెన్యూ కార్యాలయం వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తల 2.రోజుల రిలే నిరాహార దీక్షలు.ప్రధానంగా అంగన్వాడీల వేతనాలను పెంపు చేయాలని కోరుతూ డిమాండ్. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కార్యకర్తలకు సంక్షేమం పథకాలు అందడం లేదన్న కార్యకర్తలు. హెల్పర్ల పదోన్నతుల్లో రాజకీయ జోక్యం కారణంగా ప్రమోషన్లు కోల్పోతున్నామని ఆవేదన. లేనిపక్షంలో మార్చి 2.వ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నా ద్వారా ప్రభుత్వంపై తమ వాణి బలంగా వినిపిస్తాం అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు.

# అత్యవసర పరిస్థితిలో రక్తదానం -- ప్రాణం నిలిపిన హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** రామవరం, ఫిబ్రవరి 23, 2026: మన కొత్తగూడెంలోని స్వచ్ఛ హాస్పిటల్ లో అశోక్ అనే వ్యక్తి విషం సేవించడంతో అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమైంది. రోగి కుటుంబ సభ్యులు హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ ను సంప్రదించగా, ఫౌండేషన్ వెంటనే స్పందించి తమ దాత రాధాకృష్ణన్‌ను పంపించారు. రాధాకృష్ణన్ సమయానికి రక్తదానం చేసి అశోక్ ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సేవాభావానికి ఫౌండేషన్ తరపున రాధాకృష్ణన్‌కు హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్, రామవరం కమలాకర్ టీం మెంబెర్స్ అభినందనలు తెలిపారు

